క్లుప్తంగా

వన్యప్రాణులకు హాని కలిగించవద్దు


అవగాహన కల్పిస్తున్న కాశీబుగ్గ రేంజ్ అధికారి మురళీకృష్ణంనాయుడు

సోంపేట: వన్య ప్రాణులతో పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని, వాటికి ఎటువంటి హాని కలిగించవద్దని కాశీబుగ్గ రేంజ్ అధికారి మురళీకృష్ణంనాయుడు అన్నారు. వన్యప్రాణుల వార్షికోత్సవం సందర్భంగా ఎర్రముక్కాం ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వన్యప్రాణుల వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు వై.రాజేంద్ర, ఆర్.సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చాకిపల్లి విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి రూరల్: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు టెక్కలి మండలం చాకిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై నట్లు హెచ్ఎం ఎం.అనురాధ తెలిపారు. 10వ తరగతి చదువుతున్న బొమ్మాళి అను, బొంగు లహరి వైఎస్సార్ కడప జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్-17 పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. వీరిని ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు, బి.నారాయణరావు, కె.దాలయ్య, మురళీకృష్ణ గురువారం అభినందించారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం


పథకాలను వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ఆరికవలస పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నక్క చింతామణి, పీఏసీఎస్ అధ్యోఉడు కెల్లి జగన్నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ హైందవి, పి.రామకృష్ణ, ఎం.నాగభూషణరావు, పంగ రామయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


పథకాల లబ్ధిని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గొల్లూరు సచివాలయం పరిధిలోని అనంతపురంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, గొల్లూరు, ఉప్పలాం సర్పంచ్‌లు పిన్నింటి ఈశ్వరరావు, బట్టి మాధవరావు, పార్టీ నాయకులు మూల గోపాలకృష్ణ, వెదుల్ల జయరాం, సిసింద్రీ, వి.తిరుపతి, రేఖరావు, యోగేశ్వరరావు, ఆనందరావు, ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని దివ్యజీవన సంఘం ఆవరణంలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లలితకళారంజని 162వ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి నేతృత్వంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిక జ్ఞానేశ్వర్(విజయనగరం), ఎంఎస్‌పల్లి లింగొరాజ్ నేపాక్‌లకు సన్మానించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి తంగుడు గంగాధర్, వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్జ కోటేశ్వరరావు, వేదపండితులు ధర్మపురి సీతారామశర్మ, అర్జున పాత్రో, లక్కోజు సంతోష్, మల్లా కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: బెండిలో ఆరోగ్య సురక్షలో భాగంగా ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం


టెక్కలి: బొరిగిపేటలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నాయకులు


నందిగాం: పెద్దలవునిపల్లిలో రోగులకు మందులు అందజేస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన పేరాడ తిలక్

ఆరోగ్య సురక్ష.. అందరికీ రక్ష

పేద, సామాన్య ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. గురువారం నిర్వహించిన శిబిరాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కంచిలి: బూరగాంలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ


పలాస: రంగోయి గ్రామంలో వైద్యశిబిరం


మందస: బుడారిసింగిలో జగనన్న ఆరోగ్యసురక్షలో మందులను పరిశీలిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


కోటబొమ్మాళి: చిన్నసానలో వైద్య శిబిరంలో మాట్లాడుతున్న దువ్వాడ వాణి


టెక్కలి: వైద్యులతో మాట్లాడుతున్న ఎంపీపీ సరోజనమ్మ, మాజీ ఎంపీపీ రాఘవరావు, డాక్టర్ దువ్వాడ హైందవి


కవిటి:కవిటి-3 సచివాలయంలో బీపీ చెక్ చేయించుకుంటున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


వజ్రపుకొత్తూరు: బెండి సచివాలయం వద్ద వృద్ధురాలికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


ఇచ్ఛాపురం: పంజావీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల శిబిరంలో రక్తపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది


సోంపేట: కర్తలిపాలెంలో కంటి పరీక్షలు పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ


టెక్కలి: బొరిగిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం కౌంటర్ వద్ద రోగుల తాకిడి

ఇంటింటి ప్రచారానికి సిద్ధం కావాలి


సదస్సులో మాట్లాడుతున్న సమన్వయకర్త పిరియా విజయ

ఇచ్ఛాపురం/ ఇచ్ఛాపురం రూరల్: నాలుగున్నరేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని, గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడాను స్పష్టంగా ప్రజలకు చెప్పాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి అనే అంశంపై గురువారం ఆర్జే ఫంక్షన్ హాల్లో ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ పరిధిలోని వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, పార్టీ ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో మారుమూల వీధులకు వెళ్లి ప్రచారం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రానున్న నాలుగు నెలలు కీలకమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లా), సీడాప్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్లు సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరావురెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మీ, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీ దివ్య, లాభాల స్వర్ణమణి, డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీరావు, ఆశి పురుషోత్తమరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలం, పట్టణ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ప్రకాష్ పట్నాయక్, చాట్ల తులసీదాసురెడ్డి, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, సల్ల దేవరాజు, పిలక దేవరాజు, సర్పంచ్‌లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డయాలసిస్ పింఛన్ అందజేత


పింఛన్ అందిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు సూదికొండకు చెందిన కిడ్నీ బాధితుడు నందిగాం గణేష్‌కు నూతనంగా మంజూరైన కిడ్నీబాధిత పింఛన్‌ను వైఎస్సార్ సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సీదిరి అప్పలరాజు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వా ర్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, నాయకులు బగాది సింహాచలం, మార్పు చిన్నా, సీపాన లోకేష్, సీపాన ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది ధర్మారావు, విఘ్నేశ్వరి, వలంటీర్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమం


జగనన్నే మళ్లీ సీఎం కావాలంటూ నినాదాలు చేస్తున్న సమన్వయకర్త వాణి, పార్టీ శ్రేణులు

- 'వై నీడ్ ఏపీ సీఎం' శిక్షణలో సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన వ్యవస్థల ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు ఇచ్చారని, అందుకే జగనే మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలో మండల స్థాయిలో సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులతో గురువారం 'వై నీడ్ ఏపీ సీఎం' శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఎన్ని రకాల హామీలు ఇచ్చారు..ఎన్ని నెరవేర్చారు.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చిన హామీలు.. సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టనున్న పల్లెనిద్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని వాణి కోరారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, పీఏసీఎస్ చైర్మన్ ఎస్.సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బి.హరి, వైస్ ఎంపీపీ పి.రమేష్ నాయకులు చింతాడ గణపతి, ఎస్.మోహన్, పి.సోమేష్, బి.గౌరీపతి, డాక్టర్ దువ్వాడ హైందవి, మోహన్, హెచ్.వెంకటేశ్వరరావు, జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, పి.శ్రీనివాస్,జోగారావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తులను తట్టుకునేలా నిర్మాణాలు


ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ విద్యార్థి కౌన్సిల్‌ను ప్రారంభిస్తున్న ఐజీబీసీ చాప్టర్ చైర్మన్ లీలాప్రసాద్

టెక్కలి: విపత్తులను తట్టుకునేలా భవన నిర్మాణాలు చేపట్టేలా సాంకేతిక విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని విశాఖ చాప్టర్ ఐజీబీసీ చైర్మన్ ప్రొఫెసర్ కె.లీలాప్రసాద్ సూచించారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ విద్యార్థుల విభాగాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 12 విద్యార్థి విభాగాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వరదలు, ఇతర పర్యావరణ విపత్తుల్లో సైతం తట్టుకునేలా భవన నిర్మాణాలు చేసేందుకు అనుకూలమైన సామగ్రిను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇటువంటి వ్యవస్థపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఆదిత్య కళాశాల ప్రాంగణంలో ఐజీబీసీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సహాయ చైర్మన్ కె.కుమార్‌రాజా, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, సివిల్ హెచ్ఓడీ దినకర్, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు జీడిఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సేవలే సంతృప్తినిస్తాయి


హెచ్ఎం దుర్గాప్రసాద్ పాఢిని సన్మానిస్తున్న ఎంఈఓ

కంచిలి: విధి నిర్వహణలో అందించిన సేవలతోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఎంఈఓ ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నువాగడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం హెచ్ఎం దుర్గాప్రసాద్ పాఢిని సన్మానించారు. దుర్గాప్రసాద్‌కు ఇటీవల సీతంపేట ఐటీడీఏ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు వచ్చిన సంగతి విదితమే. కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ అంతరాయం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని కేటీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పలాసలో మూడు రోజుల పాటు విద్యుత్ కోత విధిస్తున్నట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6, 7, 8వ తేదీల్లో శివాజీ నగర్, లేబరు కాలనీ, మారుతీనగర్, సూర్య కాలనీ, వివేకానంద కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, హరిశంకర థియేటర్, అన్నపూర్ణాశ్రమం, జామిఎల్లమ్మ ఆలయ ప్రాంతం, ఉదయపురం, ఫిష్‌మార్కెట్, రెడ్డికవీధి, ఉల్లాసపేట తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కొత్తమ్మతల్లి ఆలయానికి రూ.55 వేలు విరాళం


ఈఓకు చెక్ అందజేస్తున్న మాలతి

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి తాటిపర్తి గ్రామానికి చెందిన తర్ర మాలతి రూ.55వేలు అందజేసినట్లు ఈఓ వి.రాధాకృష్ణ గురువారం తెలిపారు. తన భర్త తర్ర అప్పన్న జ్ఞాపకార్థం విరాళం అందించినట్లు దాత పేర్కొన్నారు.

సైనికుడికి అభిమాన నీరాజనం


కేశవరావుకు స్వాగతం చెబుతున్న గ్రామస్తులు

కవిటి: దేశ రక్షణలో భాగంగా వివిధ హోదాలలో 25 ఏళ్ల సుదీర్ఘ సేవలందించిన కొండిపుట్టుగకు చెందిన తలగాన కేశవరావు సర్వీసు పూర్తిచేసుకుని గురువారం స్వగ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జాడుపుడి ఆర్ఎస్ నుంచి మేళతాళాలతో హారతిపట్టి స్వాగతం పలికారు. తనపట్ల గ్రామస్తులు చూపిన ఆదరాభిమానాలకు కేశవరావు దంపతులు మురిసిపోయారు.

న్యాయవాదుల నిరసన


టెక్కలి: విధులను బహిష్కరించిన న్యాయవాదులు

టెక్కలి: ప్రతి పిటిషన్‌పై 20 రూపాయల వెల్ఫేర్ స్టాంప్ ఉండాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ తీసుకున్న నిర్ణయంపై గురువారం టెక్కలి కోర్టు సముదాయం ఎదురుగా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. దీనికి బదులుగా ప్రతీ వకల్తాపై వెల్ఫేర్ స్టాంప్ రూ.100 నుంచి మరికొంత పెంచితే న్యాయవాదులకు, కక్షిదారులకు ప్రయోజనం ఉంటుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద పేర్కొన్నారు.

ఇచ్ఛాపురం: కోర్టుల్లో న్యాయవాదులు కక్షిదారుల తరఫున దాఖలు చేయాల్సిన పిటిషన్లకు రూ.20 వెల్ఫేర్ స్టాంపులను అతికించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తీసుకున్న నిర్ణయాన్ని స్థానిక బార్‌కౌన్సిల్ సభ్యులు వ్యతిరేకించారు. ఈ మేరకు గురువారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.దేవరాజు, న్యాయవాదులు నాగరాజు పాత్రో, కృష్ణమూర్తి రెడ్డి, బైరాగి, జగ్గారావు, రంగారావు, సీతయ్య, గోవిందరావు, ఎస్ఎల్ నారాయణ, మురళిబెహరా, కామేష్, రమణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

మందస: స్థానిక సచివాలయం-3లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు తెలిపారు.

సోంపేట: బారువ మేజర్ పంచాయతీ సచివాలయం-2 ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు బట్టిగళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.హరికిరణ్ తెలిపారు.

ఇచ్ఛాపురం రూరల్: కొతారీ గ్రామ సచివాలయం పరిధిలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఈదుపురం పీహెచ్‌సీ వైద్యాధికారి చలంజీ తెలిపారు.

8న పలాసలో వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని అనే అంశంపై ఈ నెల 8న పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ మేరకు గురువారం మంత్రి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు జరిగే నియోజకవర్గ పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు.

ముగిసిన నాక్ బృందం పర్యటన

టెక్కలి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాక్ బృందం పరిశీలన గురువారంతో ముగిసింది. నాక్ చైర్మన్ టి.సి.తరనాథ్, కో-ఆర్డినేటర్ నాగేంద్ర అంబేడ్కర్ సోలే, సభ్యురాలు వి.సుజాత తదితరులు కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కంచిలి: జాడుపూడికి చెందిన వివాహిత నల్ల లిజారాణి సాహు ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లిజారాణికి 11 ఏళ్ల క్రితం నల్ల చక్రవర్తి చౌదరితో వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పెళ్లయిన నాటి నుంచి భర్త, అత్త మణిత చౌదరిలు వరకట్నం కోసం వేధిస్తున్నారు. ఈ క్రమంలో వేధింపులు ఎక్కువ కావడంతో బుధవారం రాత్రి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన లిజారాణిని రక్షించడానికి వెళ్లిన భర్త రెండు చేతులూ కాలిపోయాయి. అనంతరం లిజారాణిని సోంపేట సీహెచ్‌సీలో చేర్పించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

దేవదాయ - ధర్మదాయ శాఖ

శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం

రావివలస గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా

శ్రీ స్వామి వారికి భక్తులచే సమర్పించబడిన తలనీలాలు (కొప్పు) ను వసూలు చేసుకొను లైసెన్సు హక్కు కొరకు బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, రావివలస గ్రామములో వేంచేసియున్న శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం కోడ్ నెం.21293 నందు తే.12.10.2023ది నుండి తే.11.10.2024ది వరకు అనగా ఒక (1) సంవత్సరములు కాలపరిమితికి మొక్కులు ద్వారా భక్తులచే శ్రీ స్వామి వారికి సమర్పించబడిన తలనీలములు (కొప్పు) ను వసూలు చేసుకొను హక్కు కొరకు తే.13.10.2023ది ఉదయం గం. 11.00 ని॥లకు సదరు స్వామి వారి దేవాలయం వద్ద దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారులు మరియు గ్రామ పెద్దలు సమక్షములో బహిరంగ వేలం పాట వేయుటకు నిర్ణయించబడినదని ఆసక్తి గల పాటదారులు రూ.25,000/-లు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట అనంతరం హెచ్చు పాటదారుడు పాట మొత్తంను వెంటనే చెల్లించవలెను. మిగతా వివరములు కొరకు టెక్కలిలో గల గ్రూప్ దేవాలయముల కార్యాలయము పనిచేయు సమయము నందు సంప్రదించవలెను. పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

రావివలస
తే: 03.10.2023.

సం/- కార్యనిర్వహణాధికారి
శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం, రావివలస

గమనిక: శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం, రావివలస గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా దేవస్థానమునకు రాలేని భక్తులు గోత్ర నామములుతో ఆన్‌లైన్ ద్వారా పూజా, విరాళములు నిమిత్తం దేవదాయ శాఖ వెబ్‌సైటు aptemples.ap.gov.in ద్వారా లాగిన్ అయ్యి సొమ్ము చెల్లించి మీ పేరు గోత్ర నామములు Transaction రసీదు 9494903282 నెంబర్‌కు మెసేజ్ పంపవలెను.